Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 379 | హైదరాబాద్ | గురువారం | 03 -10 - 2024 | పేజీలు: 8 | రూ.3/-






- 238 ప్రాంతాల్లో నేటి నుంచి పైలట్ సర్వే
- నేడు ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి

**తెలంగాణ వీణ/హైదరాబాద్,అక్టోబర్2:** కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన పక్రియను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా నిర్వహించబోతున్నది. ఈ మేరకు డిజిటల్ హెల్త్ కార్డును అమల్లోకి తీసుకుని రాబోతున్నది. ఎలాంటి భేదాలు లేకుండా ప్రజలందరికీ హెల్త కార్డుల వివరాలు పొందు పర్చనుంది. ఈ మేరకు గురువారం పైలెట్ ప్రాజెక్ట్‌ను సిఎం రేవంత్ ప్రారంభిస్తారు. మరోవైపే ఈ అంశంపై చర్చించిన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, ప్రత్యేక నంబరుతో స్మార్ట్

వివరాలు 2లో

# డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన

## మూసీ బాధితులకు అండగా బిజెపి పోరాటం

- నేటి నుంచే కార్యాచరణ ఉంటుంది
- మూసీ బాధితులను పరామర్శించిన కిషన్ రెడ్డి



**తెలంగాణ వీణ/హైదరాబాద్,అక్టోబర్2:** హైడ్రా, మూసీ కూల్చివేతల విషయంలో బీజేపీ కార్యచరణ గురువారం ప్రకటిస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మూసీ సుందరీకరణలో భాగంగా నిర్వాసితులయ్యే బాధితులను ఆదుకునేందుకు తమ పోరాటం ఉంటుందని ఆయన తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో బుధవారం కిషన్ రెడ్డి పర్యటించారు. ఆయన వెంట బిజెపి నేత మురలీధర్ రావులు ఉన్నారు. అంబర్‌పేట్, అసెంబ్లీ, ముసారాంబాగ్, అంబేద్కర్ నగర్, తులసి నగర్ మీదుగా కృష్ణానగర్ వరకూ బస్తీలను సందర్శించారు. కేంద్రమంత్రి స్వయంగా

వివరాలు 2లో

# డబ్బుల కోసమే మూసీ సుందరీకరణ

- హైడ్రాను నడిపిస్తున్నదే రాహుల్ గాంధీ
- మీడియాతో చిట్‌చాట్‌లో కెటిఆర్ విమర్శలు

**తెలంగాణ వీణ/హైదరాబాద్,అక్టోబర్2:** డబ్బు సంచుల కోసమే మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అనుమతిచ్చారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. రాహులే వెనకుండి పేదల ఇళ్లపైకి బుల్డోజర్ పంపిస్తున్నారని ఆరోపించారు. హైడ్రాను నడిపిస్తోంది సీఎం రేవంత్‌రెడ్డి కాదని.. రాహుల్ గాంధీయేనని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. కేవలం డబ్బు కోసమే మూసీ ప్రాజెక్టును చేపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి చేపట్టింది మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. మూసీ లూటిఫికేషన్ అనికేటీఆర్ ధ్వజమెత్తారు. మూసీ సుందరీకరణపై

వివరాలు 2లో



## సమంత విడాకులకు కెటిఆర్ కారణం

- సినిమావాళ్లకు డ్రగ్స్ అలవాటు చేసిన ఘనుడు
- మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు



**తెలంగాణ వీణ/హైదరాబాద్,అక్టోబర్2:** అక్కినేని హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంత విడిపోవడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌కు హీరోయిన్ల జీవితాలతో ఆడుకోవడం అలవాటని.. వారికి డ్రగ్స్ అలవాటు చేసింది ఆయనేనని ఆరోపించారు. బాపూఘాట్ లో గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'కేటీఆర్ కు తల్లి అక్క, చెల్లి లేరా. హీరోయిన్ల జీవితాలతో కేటీఆర్ ఆడుకున్నారు. మత్తుపదార్థాలు అలవాటు చేశారు. వాళ్ల ఫోన్లు ట్యాప్ చేశారు. చాలా మంది హీరోయిన్లు త్వరగా పెళ్లిళ్లు చేసుకుని

వివరాలు 2లో

## 5న పిఎం కిసాన్ నిధులు విడుదల




**తెలంగాణ వీణ/హైదరాబాద్,అక్టోబర్2:** వ్యవసాయరంగంలో పెట్టుబడి భారాన్ని తగ్గించే చర్యల్లో భాగంగా కేంద్రం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మా న్ నిధి యోజన పథకం కింద 5న నిధులు విడదల చేయనుంది. ఖరీఫ్ పంటకాలానికి సంబంధించి కేంద్రం 18వ విడత పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన నిధులను విడుదల చేయనున్నట్టు ప్రకటించింది. ఈ పథకం ద్వారా దేశంలో మొత్తం 9 కోట్ల మంది పైగా రైతులకు లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే రైతుల ఖాతాల్లోకి జమకానున్నాయి. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు 'ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రవేశపెట్టింది. 2019 ఫిబ్రవరిలో ఈ పథకాన్ని అమలులోకి తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా రైతులకు పంట సాయంగా ఎకరానికి ఏడాదికి 6 వేల రూపాయలు అందిస్తోంది. ఈ 6 వేల రూపాయలను ఏటా మూడు దఫాలుగా నేరుగా రైతుల బ్యాంక్ అకౌంట్స్‌లో జమ చేస్తూ వస్తోంది. ఏప్రిల్ - జులై తొలి విడత గా, ఆగస్టు- నవంబర్ రెండో విడతగా, డిసెంబర్-మార్చి మూ డో విడతగా 2 వేల చొప్పున కేంద్రప్రభుత్వం ఈ ఆర్థిక సాయా న్ని అందిస్తోంది. ఇప్పుటి వరకు పీఎం కిసాన్ పథకం ద్వారా కేంద్ర సర్కార్ 17 సార్లు రైతుల ఖాతాల్లో నిధులు విడుదల చేసిం ది. ఇప్పుడు 18వ విడత నిధులు విడుదల కోసం ఎదురు చూస్తున్న రైతులకు దసరా ముందు కేంద్రం శుభవార్త చెప్పింది . తాజాగా 18వ దఫా పీఎం కిసాన్ డబ్బులను 2024, అక్టోబర్ 5న ప్రధాని నరేంద్ర మోదీ రిలీజ్ చేస్తారని పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్ పేర్కొంది. అదేవిధంగా పీఎం కిసాన్ స్కీమ్ కింద రైతులు రూ. 2 వేలు పొందాలంటే ఇ- కేవైసీ తప్పని సరిగా చేయించు కోవాలని అధికారిక వెబ్‌సైట్‌లో సూచించారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కూడా పలుమార్లు దీనిని స్పష్టం చేస్తూనే ఉంది. ఒకవేళ ఇంకా ఎవరైనా ఇ- కేవైసీ చేయించుకోకపోతే వెంటనే పూర్తి చేయాలని అధికారులు సూచిస్తున్నారు.



## తెలంగాణలో 3 రోజులు భారీ వర్షాలు..

**తెలంగాణ వీణ/హైదరాబాద్,అక్టోబర్2:** తెలంగాణలో మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.రాష్ట్రంలో మరో 3 రోజుల పాటు ఈదుడు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. రాష్ట్రంలోకి కిందిస్థాయి గాలులు ప్రధానంగా పశ్చిమ, వాయువ్య దిశల నుంచి వీస్తున్నట్టు తెలిపింది. ఈ క్రమంలోనే లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. బుధవారం ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్నగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మంతో పాటు కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. అలాగే గురువారం ఉమ్మడి మెదక్, మహబూబ్నగర్తో పాటు వికారాబాద్, కామారెడ్డి జిల్లాల్లో మోస్తరు వానలు పడే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొన్నది.



## గాంధీ భవన్‌ను ముట్టడించిన జీఓ 317 బాధితులు

**తెలంగాణ వీణ/హైదరాబాద్,అక్టోబర్2:** గాంధీ భవన్‌ను జీఓ 317 బాధితులు ముట్టడించారు. ఈ క్రమంలో భారీ సంఖ్యలో పోలీసులు మోహరించి అడ్డుకున్నారు. దీంతో బాధితులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. భారీగా ట్రాఫిక్ స్తంభించడంతో పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 48 గంటలలో జీఓ 317 పరిష్కరిస్తానని ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చారని.. ఇప్పుడు అధికార ంలోకి వచ్చిన తర్వాత తమను పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు. సూపర్ న్యూమరి పోస్టులు సృష్టించి జీవో 317 బాధితులకు స్థానిక జిల్లాలకు పంపేల ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

## గాంధీ, శాస్త్రిలకు కెటిఆర్ నివాళి




## ప్రపంచ పర్యాటక క్షేత్రంగా అవధూత దత్తపీఠం: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్ష



**తెలంగాణ వీణ/హైదరాబాద్,అక్టోబర్2:** అవధూత దత్తపీఠం ప్రపంచ పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. హైదరాబాద్ దుండిగల్‌లోని అవధూత దత్తపీఠంలో దత్తమండపం ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం మాట్లాడారు. 'గతంలో ఇదే ప్రాంతానికి పార్లమెంట్ సభ్యుడిగా ప్రాతినిథ్యం వహిం చా. ఇక్కడి నుంచే తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం కలిగింది. ఈ ఆశ్రమం పెద్ద ఎత్తున అభివృద్ధి చెంది ప్రపంచ పర్యాటక క్షేత్రంగా మారి ప్రజలందరికీ ఉపయోగపడాలని ఆకాంక్షిస్తున్నా. మైసూర్‌లో నిర్వహించాల్సిన కార్యక్రమం దుండిగల్‌లో జరిపించడం స్వామివారు తీసుకొన్న గొప్ప నిర్ణయం. ఈ నిర్ణయం ప్రజలందరికీ ప్రయోజనకారిగా ఉండాలని భావిస్తున్నా' అని సీఎం అన్నారు. దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామిజీ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డిపై ఫోర్జరీ కేసు

**తెలంగాణ వీణ/హైదరాబాద్,అక్టోబర్2:** బిఆర్ఎస్ నేత, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, రియల్టర్ పురుషోత్తం నాయుడుపై ఫోర్జరీ కేసు నమోదైంది. విజన్ రిసార్ట్స్ భాగస్వామి గంటా రాజశేఖర్ రావు ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన ఇంట్లోకి చొరబడి సంతకాలు పెట్టమని ధర్మారెడ్డి బెదిరిస్తున్నారని గంట రాజశేఖర్ రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనకు తెలియకుండానే నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని ఫిర్యాదులో బాధితుడు పేర్కొన్నాడు.

## గాంధీ, శాస్త్రిలకు సిఎం రేవంత్ నివాళి

**తెలంగాణవీణ/హైదరాబాద్,అక్టోబర్2:**గాంధీజయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. బాపూఘాట్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం, పొంగులేటి, తుమ్మల, సీనియర్ నేత విహెచ్ తదితరులు పాల్గొని నివాళి అర్పించారు. అలాగే అక్కడ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇకపోతే లాల్‌బహద్దూర్ శాస్త్రి జయంతి కూడా కావడంతో సిఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో నివాళి అర్పించారు.

## యాదాద్రి గోపురం స్వర్ణ తాపడం

### - త్వరలోనే పనులకు శ్రీకారం

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట,అక్టోబర్2:** యాదాద్రి ఆలయ విమాన గోపుర స్వర్ణమయ ఆకృతిని అధికారులు తాజాగా ఖరారు చేసినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. యాదాద్రి స్వర్ణతాపడం పనులపై సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఇటీవలే మంత్రి కొండా సురేఖ సమీక్ష నిర్వహించారు. ఆకృతి ఖరారుతో త్వరలోనే పనులు మొదలు కానున్నాయి. తొలుత స్వర్ణతాపడాన్ని 127 కిలోల బంగారంతో చేయాలని నిర్ణయించినా వివిధ కారణాలతో దాన్ని 65 కిలోలకు తగ్గించారు. విరాళాల ద్వారా ఇప్పటివరకు 11 కిలోల బంగారం, రూ.20 కోట్ల నగదు సమకూరినట్లు సమాచారం. బంగారు తాపడంపై గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిర్ణయం తీసుకున్నారు. పలువురు బంగారాన్ని విరాళంగా అందచేశారు. దీంతో ఆ మేరకు పనులు కొనసాగించాలని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిర్ణయించింది. పూర్తి వివరాలు ఒకట్రెండు రోజుల్లో వెల్లడవుతాయని దేవస్థానం అధికారులు తెలిపారు.

## డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన

(మొదటి పేజీ తరువాయి)

కార్డులివ్వనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు 119 నియోజకవర్గాల్లోని 238 ప్రాంతాల్లో పైలట్ సర్వే నిర్వహిస్తున్నారు. పైలట్ ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభిస్తారు. అత్యంత ప్రాముఖ్యం కలిగిన ఈ కార్డుల కోసం పొరపాట్లకు తావు లేకుండా వివరాలు నమోదు చేయించాలని కలెక్టర్లను ఇప్పటికే ఆదేశించారు. నియోజకవర్గంలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని ఎంచుకుని ఎన్యుమరేషన్ చేపడతారు.. ఒకవేళ పూర్తిగా అర్బన్ ప్రాంతమైతే రెండు వార్డులు/డివిజన్లు ఎంచుకుంటారు. ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి, జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను, మండలానికైతే ఒక తహసీల్దారును ప్రత్యేకాధికారులుగా నియమించారు. కుటుంబసభ్యుల వివరాల నమోదు, మార్పుచేర్పుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా డిజిటల్ సర్వేకు అధికారులు రంగం సిద్ధం చేశారు.

## రాష్ట్రంలో చేనేత రంగానికీ తిరిగి పూర్వ వైభవం

### - చేనేత ప్రదర్శనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**తెలంగాణ వీణ/హైదరాబాద్,అక్టోబర్2:** తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగానికీ తిరిగి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కమ్మ సంఘంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను మంత్రి తుమ్మల బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహాత్మ గాంధీ జయంతి రోజు చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో విదేశీ వస్తు బహిష్కరణ సందర్భంగా దేశ ప్రజల గౌరవాన్ని కాపాడింది చేనేత వృత్తిదారులేనని గుర్తు చేసుకున్నారు. ఆధునిక యంత్రాల ప్రవేశంతో తీవ్రతలు ఎదుర్కొంటున్న పరిశ్రమను కాపాడుకోవా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. ఇప్పటికే కొనసాగుతున్న చర్యలతో తోడు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు త్వరలోనే ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు.



# మూసీ బాధితులకు అండగా బిజెపి పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లి నిర్వాసిత కుటుంబాల బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూసీ నిర్వాసితులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎదుట తమ గోడు వెల్లబోసుకున్నారు. ఇళ్లు కోల్పోతే రోడ్డున పడే పరిస్థితి వస్తుందంటూ కిషన్ రెడ్డి ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. సారూ.. మీరే దిక్కంటూ బోరున విలపించారు. ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నామని, తమను ఇక్కడ్నుంచి పంపించవద్దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో డబ్బులు ఖర్చు చేసి ఇళ్లు కట్టుకున్నామని చెప్పారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. తమను ఆదుకునేందుకు ముందుకు రావాలిని కోరారు. అయితే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధితులను ఓదార్చారు. ఇళ్లు కూల్చే పరిస్థితి వస్తే తానే అడ్డుగా నిలబడి కాపాడతానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్య పడొద్దని, మీ అందరికీ బీజేపీ తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు.పేదలకు అండగా ఉండటం కోసమే మేము చేపట్టేబోయే భవిష్యత్తు ప్రణాళిక ఉంటుంది. ఈసారి మేము ఏదీ చెప్పి చేయం. హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని కిషన్ రెడ్డి అన్నారు. ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. ఇళ్ల కూల్చడంతో కేంద్రానికి ఏం సంబంధమో ఆయనే చెప్పాలి. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదు. పరస్పర రాజకీయ విమర్శలు తర్వాత చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం వల్ల వేలాది మంది పేదలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. పేదలకు అండగా ఉండటం కోసం జైలుకు వెళ్లేందుకైనా సిద్ధం. మూసీ బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది. ఎవరూ భయపడాల్సిన పనిలేదు. మీ కోసం మేము నిలబడతాం. రేపట్నుంచే కొత్త కార్యచరణ అమలు చేయబోతున్నాం. కాంగ్రెస్ బుల్డోజర్లకు అడ్డుగా నిలబడతాం. మీ ఆస్తులకు నష్టం జరగనివ్వం'అని హామీ ఇచ్చారు.

# డబ్బుల కోసమే మూసీ సుందరీకరణ

(మొదటి పేజీ తరువాయి)

డీపీఆర్ కాదు.. ప్రాజెక్టు రిపోర్టు కూడా లేదని తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు.మూసీ ప్రాజెక్టు కోసం డబ్బులు ఎక్కడ్నుంచి తెస్తారు..? అని కేటీఆర్ నిలదీశారు. మూసీపై రెండు, మూడు రోజుల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాను అని తెలిపారు. మూసీ విషయంలో సీఎంకు, మంత్రులకు సయోధ్య ఉన్నట్లు లేదన్నారు. మూసీ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లని ఎవరు చెప్పారని శ్రీధర్ బాబు అంటున్నారు. అభినవ గోబెల్స్ రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని చెప్పారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సీఎం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేని అసమర్థుడు అని కేటీఆర్ విమర్శించారు. డబ్బు సంచుల కోసమే మూసీ ప్రాజెక్టుకు రాహుల్ అనుమతి ఇచ్చారు. రేవంత్ రెడ్డి కాదు.. రాహుల్ గాంధీనే హైడ్రాను నడిపిస్తున్నారు. రాహుల్ వెనుకుండి పేదల ఇండ్లపైకి బుల్డోజర్ నడిపిస్తున్నారు. కేవలం డబ్బుల కోసమే మూసీ ప్రాజెక్టును రాహుల్ చేపట్టారు. బుల్డోజర్ ప్రభుత్వంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాహుల్ ఎక్కడున్నారు.. మూసీ ప్రాజెక్టును ఏ కాంట్రాక్టర్‌కు ఇస్తారో త్వరలో బయటపెడుతా. కాంగ్రెస్‌కు నోట్ల కట్టలు కావాలి.. కానీ బాధితుల కష్టాలు పట్టవా.. అని కేటీఆర్ నిలదీశారు.

## 800 చెరువులను కబ్జా చేసిన భారాసా నేతలు

### - మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**తెలంగాణ వీణ/హైదరాబాద్,అక్టోబర్2:** భారాస అధినేత కేసీఆర్ ఎక్కడున్నారో కేటీఆర్ చెప్పాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారాస, ఆ పార్టీ నేతల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 800 చెరువులను కబ్జా చేశారు. కబ్జా చేశారు కాబట్టే ఆ పార్టీ నేతలు భయపడుతున్నారు. రాహుల్ గాంధీకి.. హైడ్రాకు ఏంటి సంబంధం? ఇంకా డీపీఆర్ రూపొందించలేదు. అలాంటప్పుడు అవినీతి ఎలా జరుగుతుంది? మూసీ ప్రక్షాళన చేసి ఆదుకుంటామని గతంలో కేసీఆరే అన్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లోని నిర్మాణాలనే హైడ్రా కూల్చుతోంది. హైడ్రా, కూల్చివేతలపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. హైదరాబాద్‌లో చెరువులకు పూర్వ వైభవం తీసుకొస్తాం అని వెల్లడించారు.

# గాంధీ, శాస్త్రిలకు కెటిఆర్ నివాళి

### - కాంగ్రెస్ పాలనపై గాంధీలు స్పందించాలని సూచన

**తెలంగాణ వీణ/హైదరాబాద్,అక్టోబర్2:** కాంగ్రెస్ ప్రభుత్వం అమానవీయంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బలహీనుల పట్ల కర్కశత్వంతో వ్యవహరించాల్సిన అవసరం లేదని హితవు పలికారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్ర పటాలకు కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సత్యాగ్రహంతో ప్రపంచాన్ని మేల్కొలిపిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. నెల్సన్ మండేలా లాంటి నాయకులకు స్ఫూర్తినిచ్చిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని అన్నారు. సమాజంలో ఉండే అత్యంత బలహీనమైన వ్యక్తిని, ఆ సమాజం, ఆ ప్రభుత్వం ఎట్లా ఆదరిస్తున్నదనే దాన్నిబట్టి ఆ ప్రభుత్వం, వ్యవస్థ యొక్క గొప్పతనం తెలుస్తుందని మహాత్మా గాంధీ గారు స్వయంగా చెప్పారని కేటీఆర్ తెలిపారు. ఈ మాట సరిగ్గా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇప్పుడు గుర్తు చేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలోని పేదలు బాధపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ అమానవీయ పాలనపై ఢిల్లీలోని ప్రస్తుత గాంధీలు స్పందించాలని కోరారు. డీపీఆర్ లేకుండా ఇండ్లు కూలగొట్టే ప్రయత్నాలను విరమింపజేయాలని విజ్ఞప్తిచేశారు. దీనిపై మానవత్వంతో ముందడుగు వేయాలన్నారు.



# సమంత విడాకులకు కెటిఆర్ కారణం

(మొదటి పేజీ తరువాయి)

సినిమా ఇండస్ట్రీ నుంచి తప్పుకోవడానికి ఆయనే కారణం. ఆయన డ్రగ్స్‌కు అలవాటుపడి వాళ్లకూ అలవాటు చేశారు. రేవ్ పార్టీలు చేసుకుని వాళ్లని బ్లాక్ మెయిల్ చేశారు. ఈ విషయం సినీ ఇండస్ట్రీలో ఉన్న అందరికీ తెలుసు. బీఆర్ఎస్ దొంగ ఏడుపులు మాకవసరం లేదు. హరీశ్ రావు మనస్సున మనిషిగా స్పందించారు. నాపై ట్రోలింగ్ జరిగినప్పుడు ఎందుకు స్పందించలేదు. మంత్రి సీతక్క, మేయర్ గద్వాల విజయలక్ష్మిపై అసభ్యకర పోస్టులు పెట్టారు. ఐదేళ్లు బీఆర్ఎస్‌లో పనిచేశా.. నా వ్యక్తిత్వం అందరికీ తెలుసు. అసభ్యకరంగా పోస్టులు పెట్టినవారిపై ఫిర్యాదు చేశాం. రాజకీయ విలువలు దిగజారిపోయాయి. ప్రభుత్వం తప్పు చేస్తే ఎత్తిచూపాలి. వ్యక్తిత్వం దెబ్బతీసేలా ప్రవర్తించవద్దు. దుబాయి నుంచి నాలుగు సోషల్ మీడియా అకౌంట్లతో నాపై ఫేక్ పోస్టులు పెడుతున్నారు'అని సురేఖ అన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా తాను మెదక్ వెళ్లినప్పుడు.. చేనేత కార్మికుల సమస్యలను చెబుతూ.. బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు గౌరవ సూచకంగా తనకు ఒక నూలు దండ వేస్తే.. దాన్ని బీఆర్ఎస్ సోషల్ మీడియా అసభ్యకరంగా ట్రోల్ చేసిందంటూ మంత్రి కొండా సురేఖ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ ట్రోలింగ్ చూసి గడిచిన రెండ్రోజులుగా తనకు అన్నం సహించడం లేదని, నిద్ర పట్టట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్‌రావు ఇంట్లో ఆడవాళ్లపైనా ఇలాంటి ట్రోలింగ్ చేస్తే వారికెలా ఉంటుందని ప్రశ్నించారు. రఘునందన్‌రావు తనకు సోదర సమానుడని, ఆయన తనకు ఫోన్ చేసి బాధపడ్డారని వెల్లడించారు. తనపై అసభ్యకరంగా పెట్టిన పోస్టులో డీపీ హరీశ్‌రావుది ఉందన్నారు. తనపైన జరిగిన ట్రోలింగ్‌కు హరీశ్, కేటీఆర్‌లు క్షమాపణ చెప్పాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా ఇకపైన ఇలా ట్రోలింగ్‌లు చేస్తే క్షమించేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు.. కేటీఆర్ బట్టలు విప్పించి బజారున ఉరికిస్తరని హెచ్చరించారు. తనపై అసభ్యకరంగా పెట్టిన పోస్టుపైన సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశామని, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికీ తీసుకెళ్లామని చెప్పారు. కాగా.. మీడియా సమావేశం ముగిసేలోపు సురేఖ పలుమార్లు భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. ఇటు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ స్పందిస్తూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలపైన సోషల్ మీడియా ద్వారా బీఆర్ఎస్ నేతలు దాడులు చేస్తున్నారని, ఈ వర్గాలు కన్నెర్ర చేస్తే వారెక్కడుంటారని ప్రశ్నించారు. సురేఖపై పోస్టులను కేటీఆర్ ఎందుకు ఖండించలేదని నిలదీశారు. కాగా, కొండా సురేఖపై ట్రోలింగ్‌లను నిరసిస్తూ తెలంగాణ భవన్ ముట్టడికి కాంగ్రెస్ ఇచ్చిన పిలుపు ఉద్రిక్తతకు దారి తీసింది. తెలంగాణ భవన్ వద్ద దిష్టిబొమ్మ దహనం చేసేందుకు యత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్ఎస్ నేతలు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అయితే కొండా సురేఖపై అసభ్యకర పోస్టులు పెట్టడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఖండించారు. మహిళలపై గౌరవించాలని హితవుపలికారు.

# పోస్టులు పెట్టిన వారిని వదిలి పెట్టం

### మెదక్ ఎంపీ రఘునందన్‌రావు స్పష్టం



**తెలంగాణ వీణ/సంగారెడ్డి,అక్టోబర్2:** సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టిన ఎంతటివారినైనా వదిలిపెట్టేది లేదని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు స్పష్టం చేశారు. ఒక ఆడబిడ్డను అవమానించేలా పోస్టులు పెట్టడం తగదని హెచ్చరించారు. దుబ్బాక, సిద్దిపేట, సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. సంగారెడ్డి గంజి మైదాన్‌లో గాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. స్వచ్ఛభారత్‌లో బాగంగా రోడ్లను ఊడ్చి శుభ్రం చేశారు.హైడ్రా గురించి ఎవరిష్టం వచ్చినట్టు వారు అవగాహన లేకుండా మాట్లాడాతున్నారని, దీనిపై సీఎం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. హైడ్రాపై వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస చేసినవన్నీ మర్చిపోయి, మా మీద నుంచి బుల్డోజర్లు వెళ్లాలని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తప్పు ఎక్కడ జరిగినా.. బుల్డోజర్లు వస్తాయని, బుల్డోజరు తప్పు చేసిన వారి మీద నుంచి తప్పకుండా వెళ్తుందని వ్యాఖ్యానించారు.

# మంత్రి సురేఖ బేషరతు క్షమాపణలు చెప్పాలి

**● బిఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్ ● సురేఖ వ్యాఖ్యలపై మండిపడ్డ నటి హేమ**

**తెలంగాణ వీణ/హైదరాబాద్,అక్టోబర్ 2:** మంత్రి కొండా సురేఖ బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. 'ఎక్స్' వేదికగా స్పందించిన ఆయన.. కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆమె బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ వాదనల్లో పసలేకే వ్యక్తిగత దూషణలకు దిగుతారన్న మార్గరెట్ థాచర్ కోట్‌ను పోస్టుతో జతపరిచారు. బాధ్యతగల మంత్రిగా దిగజారి మాట్లాడడం మంచిది కాదు. కొండా సురేఖపై జరిగిన ట్రోలింగ్‌ను ఒక మహిళగా ఖండించాం. కానీ, ఇవాళ సినీ పరిశ్రమలో ఉన్న మహిళలపై చేసిన వ్యాఖ్యలు తీవ్రమైనవి. ఒక మహిళగా మరో మహిళను కించపరిచేలా మాట్లాడడం బాధాకరం. తనపై ఎవరో ట్రోల్ చేస్తే కేటీఆర్‌కు ఆపాదించడం, వ్యక్తిగతంగా దూషించడం సరైంది కాదు. సీఎం రేవంత్ రెడ్డి మమ్మల్ని కామెంట్ చేసినప్పుడు తాము మహిళలమన్న విషయాన్ని కొండా సురేఖ మరిచారా అని ప్రశ్నించారు.మంత్రి కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు మానుకోవాలి. లేదంటే పరువునష్టం దావా వేస్తాం. భారాసకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కేటీఆర్‌పై సురేఖ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. మహిళా మంత్రులను అడ్డం పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారు. సినీ పరిశ్రమను కించపరిచే విధంగా కొండా సురేఖ మాట్లాడారని ఘాటుగా స్పందించారు. కొండా సురేఖ వ్యాఖ్యల పట్ల మహిళగా సిగ్గుపడుతున్నా. రాష్ట్ర మంత్రి అన్న స్థాయిని మర్చిపోయి ఆమె మాట్లాడుతున్నారు. వారి నోళ్లను యాసిడ్‌తో శుభ్రం చేయాలి. కేటీఆర్ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోం. హైడ్రాతో పడిపోతున్న కాంగ్రెస్ గ్రాఫ్‌ను కాపాడుకోవడం కోసమే కొండా సురేఖ, సీతక్కతో మాట్లాడిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై రాజకీయ ఆరోపణలు గుప్పిస్తూ.. అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. అటు రాజకీయ వర్గాల్లో, ఇటు సినీ పరిశ్రమలో చర్చనీయాంశమయ్యాయి. మంత్రి వ్యాఖ్యలను ఇప్పటికే హీరో నాగార్జునతో పాటు ప్రకాశ్ రాజ్ ఖండించగా.. తాజాగా నటి హేమ కూడా స్పందించింది. మిగతా రంగాల్లో పనిచేసే ఆడవారికి ఎలా అయితే గౌరవం ఇస్తున్నారో.. సినిమా రంగంలో ఉన్న ఆడవారికి కూడా గౌరవం ఇవ్వాలని ఆమె అన్నారు. సినిమా రంగంలో ఉన్న ఆడవారికి కూడా ఆత్మగౌరవం ఉంటుందని వ్యాఖ్యానించారు.





తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి 8328209811

## కరీంనగర్ జిల్లాలో టీజిఎఫ్ బృందం బైక్ ర్యాలీ...




**తెలంగాణ వీణ/కరీంనగర్ జిల్లా, అక్టోబర్ 02 :** గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిటీజీఎంసి మెంబర్ డాక్టర్ బండారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించారు.అనంతరం డాక్టర్ బండారి రాజ్ కుమార్ నేతృత్వంలోని వందమంది టి జి ఎఫ్ బృందం బైక్ లతో ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ఓటరు నమోదు ప్రక్రియ అవగాహన కార్డులతో బైక్ ర్యాలీగా జిల్లా కమాన్ సర్కిల్, బస్టాండ్, తెలంగాణ చౌరస్తా, ఐబి చౌరస్తా మీదుగా కోర్టు చౌరస్తా వరకు ఓటర్ అవగాహన నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో పలు మేధావులు పట్టభద్రులు విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం కోర్ట్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి డాక్టర్ బండారి రాజ్ కుమార్ పూలమాలవేసి నమస్కరించారు. భారతదేశానికి ఓటు హక్కు ప్రసాదించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని స్మరించుకుంటూ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో పట్టభద్రుల ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతి ఒక్కరు అందుబాటులో ఉన్న పద్ధతులలో ఓటరు నమోదు ప్రక్రియ చేసుకోవాలని వివరించారు. పట్టబద్రులు అధికంగా ఉన్నప్పటికీ గత ఎన్నికలలో కొన్ని లక్షల మంది ఓటరు నమోదు చేసుకోలేక తమ విలువైన ఓటు హక్కు వినియోగించుకోలేకపోయారు. ఈసారి ఐదు లక్షల ఓట్లు లక్ష్యంగా టీజీఎఫ్ బృందం అవగాహన కల్పిస్తూ కొనసాగుతున్నది.టి జి ఎఫ్ బృందం కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాలలో కోఆర్డినేటర్స్ తో ఓటర్ నమోదు ప్రక్రియ చేయిస్తున్నది. కావున అర్హులైన పట్టభద్రులు అందుబాటులోకి తెచ్చిన ఓటర్ ఎన్రోల్మెంట్ లింక్ మరియు స్కానర్స్ ని సద్వినియోగం చేసుకోగలరు అని డాక్టర్ బండారి. రాజ్ కుమార్ తెలిపారు.

## కుల,మతాల మధ్య చిచ్చు పెడుతున్న కేంద్ర ప్రభుత్వం

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



**తెలంగాణ వీణ/బయ్యారం, అక్టోబర్ 2:** దేశంలోని ప్రజలను రెచ్చగొట్టి, కుల,మతాల మధ్య బిజెపి ప్రభుత్వం చిచ్చు పెడుతుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఆరోపించారు.మండలంలోని బుడగ జంగాల కాలనీ శాఖ ఎనిమిదో మహాసభ నిడికొండ చంటి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు పోరాటాలే మార్గమని కేంద్రంలోని మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం కుల,మతాల మధ్య చీలికలు తీసుకువచ్చి విద్వేషాలను రెచ్చగొట్టి పాలన కొనసాగిస్తున్నదని ఆయన ఆరోపించారు. దేశంలో ప్రజలు ప్రజాస్వామిక హక్కులు కాలరాసి నియంతృత పాలన తీసుకు రావడానికి బిజెపి నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయడంలో మీన మేషాలు లెక్క వేస్తుందని, ప్రధానంగా రైతు రుణమాఫీ అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని,ఇచ్చిన హామీల అమలుకు ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి,ఆర్ఎస్ఎస్ ఈ రెండు కవల పిల్లలని ఆర్ఎస్ఎస్ ఆదేశాల మేరకు మైనార్టీలపై బిజెపి ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా దాడులు చేస్తున్నదని ఆయన ఆరోపించారు. దేశంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనులలో బిజెపి నేతలు ఉన్నారని ఆయన విమర్శించారు.నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడిందని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని వారు ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో బిజెపికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింతగా ముందుకు తీసుకుని ప్రజల్లోకి వెళ్లాలని ఆయన పిలుపు నిచ్చారు. బి జె పి పేదల సమస్యలను వదిలి కార్పోరేట్లకు అనుకూల విధానాలు చేపడుతున్నదని దాని వల్ల నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఆయన తెలిపారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకి ధారాధత్వం చేస్తున్నదని దీనికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను ఉధృతం చేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని ఆయన పిలుపునిచ్చారు . ఈ మహాసభలో ఆ శాఖనూతన కార్యదర్శిగా సిరిగిరి శ్యామ్ సుందర్ ఏకగ్రీవంగా ఎన్నుకునారు.ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మండా రాజన్న, మండల కార్యదర్శి నంబూరు మధు నాయకులు ఎన్ మారయ్య, నాగేశ్వరరావు,శ్యాంసుందర్, వెంకటేష్, బొబ్బిలి,కన్నయ్య తదితరులు ఉన్నారు.

## స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి




**తెలంగాణ వీణ/కాప్రా, అక్టోబర్ 2 :** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా 2 10 2024 ఉదయం 11 గంటలకు జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర నివాళి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు.ముందుగా ప్రసంగిస్తూ మహాత్మా గాంధీ ఈ ఈ దేశ విభజన సందర్భంగా మత ఘర్షణలు జరుగుతూ ఉంటే మతసామరస్యం కోసం సభలు సమావేశాలు నిర్వహిస్తూ ముస్లింలు కూడా ఈ దేశ వాసులే వారు ఈ దేశంలోనే ఉంటారు. హిందూ ముస్లిం భాయి భాయి అని శాంతి సభలు నిర్వహిస్తుంటే ఆ శాంతి సభలోనే మనువాద మతోన్మాద శక్తులు ఇది హిందూ దేశం గానే ఉంటది ఈ దేశంలో ముస్లింలు ఉండరాదు అని గాడ్సేను ప్రేరేపించి మహాత్మ గాంధీని కాల్చి చంపారు అని అన్నారు.మహాత్మా గాంధీ విగ్రహానికి స్ఫూర్తి గ్రూప్ నాయకులు జి శివరామకృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. స్ఫూర్తి గ్రూప్ నాయకులు విద్యావేత్త జయ ప్రకాష్ మాట్లాడుతూ భారత స్వాతంత్రం పోరాటంలో మహాత్మా గాంధీ కృషి అమోఘం అని చెప్పారు. దక్షిణాఫ్రికాలో ఆయన వివక్షకు గురై దానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు అని చెప్పారు. స్వాతంత్ర పోరాటంలో తనదైన శైలిలో బ్రిటిష్ వారిని వెల్లగొట్టి స్వాతంత్రం సాధించారు. అయితే ఆయన మతసామరస్యానికి కృషి చేశారని చెప్పారు. మతోన్మాదాన్ని వ్యతిరేకించి మానవులందరూ ఒకటే అని ప్రబోధించారని చెప్పారు. మహాత్మా గాంధీ మతోన్మాద దుర్మార్గులచే కాల్చి చంపబడ్డారని అన్నారు. అయితే అలా చంపిన వారి నాయకత్వంలోనే నేడు భారతదేశంలో పరిపాలన సాగుతుందని చెప్పారు. ఆటు గాంధీని చంపిన గాడ్సేను పూజిస్తూనే ఇటు మహాత్మా గాంధీకి పూలమాలలు వేస్తున్నారని ఇది చాలా దారుణం అని చెప్పారు. నేడు భారతదేశానికి మతసామరస్యం లౌకికవాదం చాలా అవసరమని అన్నారు. నేడు ఈ మనువాద మతోన్మాదుల ఆగడాలు చూస్తుంటే నేడు గాంధీ అవసరం మరింత పెరిగిందని గుర్తు చేస్తూ.. పాలకుల ఉన్మాదుపు పోకడలకు వ్యతిరేకంగా ప్రజానీకం ఐక్యంగా పోరాడాలని చెప్పారు. గొడుగు యాదిగిరి రావు, జయరాజ్, శివరామకృష్ణ, రాజమల్లు, జయప్రకాష్, శారద, రుక్కయ్య, దుర్గా చారి, తదితరులు పాల్గొన్నారు.వచ్చిన ప్రతి ఒక్కరు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

## మహాత్మగాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి




**తెలంగాణ వీణ/కరీంనగర్ టౌన్, అక్టోబర్ 02:** జాతిపిత మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని, DCC కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరింనగర్ అసెంబ్లీ నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అద్యక్షుడు. సూడ చైర్మన్ కోమటి రెడ్డి నరెందర్ రెడ్డి, మాజి ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, మాజి హౌజ్ ట్రైప్ చేసేన్ బొమ్మశ్రీరామ చక్రవర్తి హాజరై మహత్మ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు ఆర్పించడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు మాట్లడతు వ్యాపారం సెగతో దేశంలో చొరబడి పైచక్షికత్వం చర్యకు పాల్పడి దారుణమైన హింసతో 200సంవత్సరాలు రాజ్యాన్ని ఏలిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని దేశం నుండి తరిమికొట్టడానికి ఎన్నో ఉద్యమాలు,సత్యగ్రహాలు, పోరాటలు చేసి. యావత్ భారత దేశ ప్రజలందరికీ ఒక ఉద్యమ నాయకుడిగ అండగ నిలిచిన అవశ్యక పోరట యొదుడు మహత్మగాంధీ అందుకే దేశంలో వారు నేటికీ జాతి పితగ కీర్తింపబడుతున్నారన్నారు,

## ఎస్‌బిఐ ఏటిఎం చోరీ కేసును చేధించిన బయ్యారం పోలీసులు

- అధికారులను అభినందించిన డిఎస్పీ



**తెలంగాణ వీణ/బయ్యారం,అక్టోబర్ 2 :**బయ్యారం మండల కేంద్రంలో ఎస్బిఐ ఏటిఎమ్ లో పిబ్రవరి 18 , 2024 న, అంతరాష్ట్ర దొంగల ముఠా ఏటిఎమ్ మిషన్ ని ధ్వంసం చేసి సినీ ఫక్కీలో సుమారు 29 లక్షల దొంగ తనం చేసి పరారయ్యారు.వారిని పట్టుకొని బయ్యారం పోలీసు స్టేషన్ కు తీసుకోచ్చినట్లు సిఐ రవి కుమార్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రం జోద్ పూర్ జిల్లా పలోడి ప్రాంతానికి చెందిన అబ్దుల్ గని ,కొంత మంది కలిసి కారులో వచ్చి గ్యాస్ కట్టర్ తో 1: 20 గం,,నిమిషాలలో వ్యవధిలో ఎటిఎం దొంగతనం ఎలా చేశారో పోలీసులు ఏటిఎమ్ మిషన్ ఎదుట నగదు దొంగిలించిన విధానం ను మీడియా ముందు వివరించాడు.ఇతని పై రాష్ట్రంలో పలు ఏటిఎమ్ దొంగతనం కేసులు ,పలు పోలీసు స్టేషన్ లలో చీటింగ్ కేసులు నమోదూ అయినట్లు తెలిపారు.ఇతని పై ఏ1 నిందితునిగా కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంతరాష్ట్ర ఏటిఎమ్ దొంగలు పట్టుకున్న ఎస్.ఐ తిరుపతి , ఇతర పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పి రాంనాథ్, డీఎస్పీ తిరుపతి రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో గార్ల ఎస్ ఐ జీనత్ కుమార్ ,ఇతర పోలీసు సిబ్బంది,అనిల్ ,రంజిత్ ,శ్రీను ,తదితరులు ఉన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి ఘన నివాళులు



**తెలంగాణ వీణ/తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 2:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని స్థానిక గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలను తెంచడం కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారు అని తెలిపారు.అహింసా మార్గం లో లక్షలాది మంది ధేశ భక్తులను పోగుచేసి బ్రిటిష్ వారిపై పోరాటం సాగించి అందరికీ ఆదర్శనీయుడయ్యాడని కొనియాడారు.మహాత్ముని స్ఫూర్తి తో ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛ భారత్ ను దేశ వ్యాప్తంగా నిర్వహించి ప్రజలకు పరిసరాలు, పరిశుభ్రత పాటించడం, బహిరంగ మలవిసర్జన నివారించేలా ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం చేసి అంటురోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని రక్షించే విధంగా క్రృషి చేస్తున్నారు అని తెలిపారు.బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కన్నెకంటి క్రిష్ణా రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పైండ్ల రాజేష్,జలగం రవి, విష్ణు వర్ధన్ చారి, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్, అర్బన్ ఉపాధ్యక్షులు నర్కుటి ఛలపతి రాజ్,తదితరులు పాల్గొన్నారు.

## మధురానగర్‌లో ప్రారంభమైన ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



**తెలంగాణ వీణ/గంగాధర, అక్టోబర్ 02 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం లోని మధుర నగర్ లో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతకమ్మ పండుగ ఆశ్వీయుజ శుద్ధ అమవాస్య రోజున ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజులపాటు ఆడపడుచులు దుర్గాష్టమి రోజున సద్దుల బతుకమ్మతో అంగరంగ వైభవంగా పూల పండుగ వేడుకలను ఘనంగా జరుపుకుంటారు. అక్టోబర్ 2వ తేదీన బుధవారం ఎంగిలిపూలతో ప్రారంభమైన ఈ పూల పండుగ 9 రోజుల పాటు గ్రామ గ్రామాన ఆడపడుచులు బతుకమ్మ సంబరాల్లో మునిగితేలుతారు. ఊరు వాడ చిన్నా పెద్ద తేడా లేకుండా మహిళలు తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చి సాయంకాలం ప్రధాన కూడళ్ళకు బతుకమ్మలను తీసుకెళ్ళి వాటి చుట్టూ లయబద్ధంగా తిరుగుతూ ఆడిపాడిపాడుతారు.తొమ్మిది రోజుల పాటు మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ వేడుకలను రోజుకో పేరుతో తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, నైవేద్యం సమర్పిస్తారు. తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ, రెండవ రోజు అటుకుల బతుకమ్మ, మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగవ రోజు నానబియ్యం బతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతుకమ్మ, ఆరవ రోజు అలిగిన బతుకమ్మ, ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ, 8వ రోజు వెన్నముద్దల బతుకమ్మ, 9వ రోజు సద్దుల బతుకమ్మ నిర్వహిస్తారు. చివరి రోజు సద్దుల బతుకమ్మనాడు తీరొక్క పూలతో నిలువెత్తు బతుకమ్మను పేర్చి పసుపు కుంకుమ తో గౌరమ్మను తయారు చేసి పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం ఆటపాటలతో గౌరీ దేవిని కొలిచి చివరకు బతుకమ్మలను చెరువులు, కుంటలు, పారేనీళ్ళలో నిమజ్జనం చేస్తారు. పసుపు కుంకుమలతో ముత్తయిదు మహిళలు వాయినాలు ఇచ్చుకొని, పిండి వంటలను ప్రసాదంగా స్వీకరిస్తారు.

## పిడుగుపాటుకు మహిళా మృతి....



**తెలంగాణ వీణ/రేగొండ, అక్టోబర్ 2 :** రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన కరట్లపల్లి లక్ష్మి 45 భర్త నరేష్ మధ్యాహ్నం వ్యవసాయ భూమి మిరప తోటలో ఎరువుల మందు వేసి ఇంటికి వచ్చే క్రమంలో మెరుపులతో కూడిన వర్షం రాగ పిడుగు పడి మృతురాలు అక్కడికక్కడే మరణించారు వారికి ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నట్లు కుటుంబీకులు తెలిపారు . ఆ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే భూపాలపల్లి గండ్ర సత్యనారాయణ రావు . ఆయన వెంట ఆయన వెంట మాజీ ఎంపీపీ పున్నం రవి లక్ష్మి బొజ్జం రవి. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరామరెడ్డి. ఆ కుటుంబాన్ని పరామర్శించారు ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్ గ్రామ సర్పంచ్ దగ్గు సంధ్య వెంకన్న పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో పెరుకా శ్రావణ్




**తెలంగాణ వీణ/గంగాధర, అక్టోబర్ 2:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ లో జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న బిజెపి చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్. మరియు ఆర్యవైశ్య సోదరులందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండలంలో వాడవాడలా బతుకమ్మ సందడి


- ఎంగిలి పూల బతుకమ్మ సంబురం



**తెలంగాణ వీణ/అశ్వారావుపేట, అక్టోబర్2:** తెలంగాణ గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టే ప్రకృతితో మమేకమయ్యే సంబరం బతుకమ్మ పండుగ. మండలంలోని వాడవాడలా ప్రారంభమయ్యాయి. నేటి నుండి తొమ్మిది రోజులు తీరక్క పూలతో బతుకమ్మల చుట్టూ పేర్చి ఆడి పాడే ఆడపడుచులు బతుకమ్మ సంబరాల్లో మునిగిపోతారు. తిరుమల కుంట పంచాయతీ తో గూడెం పాఠశాలలో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. ఉపాధ్యాయులు రవి, విద్యార్థిని విద్యార్థులు, గ్రామాల్లోని మహిళలు, అంగన్వాడి టీచర్లు జగద, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు భర్తీ కాంగ్రెస్‌కె సాధ్యం: జక్కుల జగదీష్

**తెలంగాణ వీణ/అశ్వారావుపేట, అక్టోబర్2:** ఉద్యోగాల భర్తీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం అవుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల జగదీష్ అన్నారు. ఏకధాటిగా పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులు కాంగ్రెస్ పార్టీ చేసిందని కాంగ్రెస్కే సాధ్యమన్నారు. టిఆర్ఎస్ హయాంలో ఎవరికి ఉద్యోగాలు రాలేదని నిరుద్యోగుల సంఖ్య పెరిగి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆగమైందన్నారు. ఇటీవల డీఎస్సీ ఫలితాలు విడుదల చేసి నిరుద్యోగుల కల నెరవేరేలా కాంగ్రెస్ ప్రభుత్వంముందుకు సాగుతుందని అన్నారు. అశ్వరావుపేట మండలంలోని డీఎస్సీ ఫలితాలు ఆధారంగా చాలామంది నిరుద్యోగులు ఉద్యోగులుగా మారుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరాల శ్రీను,నల్లపు నరసింహారావు, తమ్మిశెట్టి శ్రీను,దుర్గారావు, నారా జగదీశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.



# నాచారం అన్నపూర్ణ కాలనీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..






**తెలంగాణ వీణ/నాచారం:** నాచారం రాఘవేంద్ర నగర్‌లోని అన్నపూర్ణ కాలనీలో ఎంగిలి పువ్వుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సాంప్రదాయ వస్త్రాలతో మహిళా మణులు అందంగా తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి అందరు కలిసి అన్నపూర్ణ కాలనీలో బతుకమ్మను పెట్టి చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరూ కలిసి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్,కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు. అన్నపూర్ణ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలకు బతుకమ్మ పాటల కోసం డీజే సౌండ్స్,లైట్స్,మంచి నీరు ఏర్పాట్లు చేశారు.

# రాఘవేంద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫేస్ 3లో ఘనంగా ఎంగిలి పువ్వు బతుకమ్మ సంబరాలు



**తెలంగాణ వీణ/నాచారం:**నాచారంలోని రాఘవేంద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫేస్ 3 వారి ఆధ్వర్యంలో ఎంగిలి పువ్వుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.సాంప్రదాయ వస్త్రాలతో మహిళా మణులు అందంగా తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి అందరు కలిసి కాలనీలో బతుకమ్మను పెట్టి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి మహిళలు ఈ తొమ్మిది రోజులు ఎంతో సంతోషంగా ఉంటామని తెలిపారు. ఈ బతుకమ్మ సంబరాలలో కాలనీ మహిళలు పోతగాని విజయలక్ష్మి,సుగుణమ్మ,రాణి, నిర్మల,స్వప్న, పావని, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సురేఖ పై అనుచిత పోస్టులకు కారణమంటూ కేసిఆర్, కేటీఆర్, హరీష్ పై మడికొండ స్టేషన్‌లో ఎమ్మెల్యే నాగరాజు, జంగా ఫిర్యాదు

**తెలంగాణ వీణ/హనుమకొండ ప్రతినిధి: అక్టోబర్ 2:** గత మూడు రోజులు క్రితం అటవీ పర్యావరణ దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ అక్క కి జరిగిన అవమానం తెలంగాణ మహిళా లోకానికి జరిగిన అవమానంగా భావిస్తున్నామని, అసభ్యకరంగా పోస్ట్ చేసిన వారిపై, కెసిఆర్, కేటీఆర్ హరీష్ రావు ల మీద బుధవారం మడికొండ పోలీస్ స్టేషన్ లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పిటిషన్ అందజేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే, చైర్మన్ మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులను ప్రొత్సహిస్తున్న బీఆర్ఎస్ కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారు జాగ్రత్త అని హెచ్చరించారు. ఒక మహిళ ప్రజా ప్రతినిధిని, ఇలా ట్రోల్ చేసే వారిని ప్రోత్సహిస్తూన్న బుద్ధిలేని దద్దమ్మలు హరీశ్ రావు, రకుల్ రావు (కేటీఆర్ ) లను వెంటనే కఠినంగా శిక్షించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు డిమాండ్ చేశారు. హరీశ్ రావు ఒక ట్వీట్ పెట్టి వదిలేయడం కాదని, వారే స్వయంగా పోస్ట్ పెట్టిన వారినీ తీస్కొని వచ్చి పోలీస్ వారి అప్పచెప్పి క్షమాపణ చెప్పాల్సిందే అన్నారు. అలాగే గతంలో మంత్రి సీతక్క పై, పొన్నం ప్రభాకర్ పై కూడా టిఆర్ఎస్ మీడియా తప్పుడు పూతల పూసింది. అయినా వేరే ఆగడాలు మితిమరుపుతున్న సందర్భంగా వీరిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారిని దుమ్ము దులుపుతారని బహిరంగంగా హెచ్చరించారు. బీఆర్ఎస్ ఓడిపోయిన తర్వాత మీ పార్టీ సోషల్ మీడియా కోసం చాలామందిని నియమించుకొని తప్పుడు పోస్టులు పెడుతున్నారని, ఇలాంటి తప్పుడు రాతలు, వెకిలి చేష్టలు మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యంగా మహిళా నాయకులను కించపరిచే ప్రయత్నం చేస్తే తప్పకుండా తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని కేటీఆర్, హరీష్ ను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హెచ్చరించారు. ఈ పిటిషన్ అందజేసే కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బొంతు రామ్మోహన్‌ను పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

## - సీఎం వెంట వేం నరేందర్‌రెడ్డి, మందుముల పరమేశ్వర్‌రెడ్డి




**తెలంగాణ వీణ, ఉప్పల్:** నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ రావు తల్లి కమలమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు. మాతృవియోగంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న బొంతు రామ్మోహన్ రావు చర్లపల్లిలోని నివాసానికి బుధవారం రాత్రి సీఎం రేవంత్‌రెడ్డిగారు విచ్చేసి పరామర్శించారు. రామ్మోహన్‌రావు,ఆయన భార్య చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవిలను ఓదర్చారు. ఈ సందర్భంగా కమలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. సీఎం వెంట రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ,ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి ,జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ,మేడ్చెల్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ ,పవని రెడ్డి ,సీత రామ్ రెడ్డి దానపాల్ రెడ్డి మరియు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,కార్యకర్తలు ఉన్నారు.

# భువనగిరి సంజీవ్ నగర్‌లో ఘనంగా ఎంగిలి పువ్వు బతుకమ్మ సంబరాలు



**తెలంగాణ వీణ/భువనగిరి:** భువనగిరి సంజీవ్ నగర్ లో ఎంగిలి పువ్వుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సాంప్రదాయ వస్త్రాలతో ఒకే రంగు చీర కట్టుతో మహిళా మణులు అందంగా తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి అందరులు కలిసి సంజీవ్ నగర్ లో బతుకమ్మను పెట్టి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి మహిళలు ఈ తొమ్మిది రోజులు ఎంతో సంతోషంగా ఉంటామని చెప్పారు

# లాలాగూడ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఈశ్వర్ లాల్ ఘనంగా పదవి విరమణ వేడుక




**తెలంగాణ వీణ, హైదరాబాద్:** లాలాగూడా పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఈశ్వర్ లాల్ పదవి విరమణ వేడుక బుధవారం సాయంత్రం లాలాగూడ పోలీస్ స్టేషన్ ఆవరణలో సందడిగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు పదవి విరమణ పొందిన ఏఎస్ఐ ఈశ్వర్ లాల్ ను అభినందించి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ అడుగుజాడలో నడవాలి



**తెలంగాణ వీణ/తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 2:** పాలకుర్తి నియోజకవర్గం లోని తొరూరు మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు.దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలని మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పార్టీ క్యాంపు కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ,మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్ల నర్సింహులు ల జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్ముని ఆశయాలకు అనుగుణంగానే పేదలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. స్వాతంత్ర సమరయోధుడు లాల్ బహదూర్ శాస్త్రి దేశంలో ఎన్నో సంస్కరణలకు నాంది పలికాడని, దేశాన్ని అభివృద్ధి బాటలో తీసుకొచ్చాడన్నారు.భూమి కోసం భుక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో విస్నూర్ దేశ్ ముఖ్ ఆరాచాలకు వ్యతిరేకంగా నల్ల నరసింహులు పోరాటం చేశారన్నారు.వారి స్ఫూర్తితోనే పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డిలు పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,రూరల్ డెవలప్మెంట్ కమిషన్ డైరెక్టర్ వెంకట నారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి,మోత్కూరి రవీంద్ర చారి,గుండాల నర్సయ్య,ధరావత్ సోమన్న,తాళ్లపల్లి బిక్షం గౌడ్, వరప్రసాద్, వెంకటాచారి,గంజి దేవేందర్ రెడ్డి,ధర్మారపు మహేందర్,కల్లూరి కుషాల్,దొంగరి శంకర్,కిషన్ యాదవ్,ఎండి జలీల్,ముద్దసాని సురేష్,వెంకన్న యాదవ్,శీలం హరిత,వెలుగు మహేశ్వరి, చిదిరాల రవి,హేమంత్ నాయక్, గూడెల్లి రామచంద్రయ్య,నడిగడ్డ మధు, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి నివాళులు: కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్



**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం గౌతమ్ నగర్ డివిజన్‌లోని తూర్పు ఇందిరా నెహ్రూ నగర్లో గాంధీ విగ్రహానికి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ , పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్ , బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహాన్నికీ పూలమాలవేసి ఘనంగా నివాళులు: గున్నాల సునీత శేఖర్ యాదవ్



**తెలంగాణ వీణ, మల్కాజిగిరి:** గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మౌలాలి డివిజన్ గాంధీనగర్లో కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ , గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ బుడంపల్లి శ్రీనివాస్ రమేష్ పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి నివాళులు: మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** మల్కాజ్గిరి గాంధీ పార్క్ లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి నా మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ఈ కార్యక్రమం లో నందు యాదవ్, రవి, మహేష్, సునీల్ యాదవ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నక్రాంతి కాలనీలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు




**తెలంగాణ వీణ/నాచారం:**మహాత్మ గాంధీ 155 వ జయంతి సందర్భంగా చిన్నక్రాంతి కాలనీలో కాలనీ వాసులు గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం గాంధీజీ సేవలను గూర్చి పలువురు వక్తలు కొనియాడారు. గౌరిగె నర్సింహా కురుమ, నిలుగొండ వెంకటేష్ గౌడ్ ,రాజేందర్ రెడ్డి,సంజీవ్,శివ పటేల్,ప్రవీణ్ కురుమ,సతీష్,రామరాజు పటేల్,ప్రశాంత్ యాదవ్,ప్రవీణ్ యాదవ్,విక్రమ్ గౌడ్, నవీన్ రెడ్డి,యాకస్వామిలు పాల్గొన్నారు



గురువారం 03 అక్టోబర్ 2024
తెలంగాణ వీణ
హైదరాబాద్

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్..





**తెలంగాణ వీణ/నాచారం:** భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్ అభియాన్ లో భాగంగా సేవా కార్యక్రమముగా నాచారం పారిశ్రామిక వాడలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రిలో మహాత్మా గాంధీ చిత్రపటానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఘనమైన నివాళి అర్పించి ఈ ఎస్ ఐ ఆసుపత్రి పరిసరాలు శుభ్రపరిచి ఆసుపత్రి సిబ్బందికి వైద్య పరికరాలను, పేషంట్ బెడ్స్ ను ,ఆపరేషన్ థియేటర్ సంబంధించిన లైట్లు, మీటర్లను , ప్రభాకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ ఆసుపత్రి డాక్టర్ సతీష్, ఆర్ ఎం ఓ డా శ్వేతగారు, డా సతీష్, డాక్టర్స్ సూపరిండెంట్ గ్రేస్ మేడం,నర్సులు వైద్య సిబ్బందితోపాటు బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఎం ప్రకాష్ ఆర్ మోహన్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, చంద్రమౌళి, రాజిరెడ్డి మంజులవాని, ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్, క్రాంతి కుమార్ తదితరులతోపాటు అనేకమంది సీనియర్ నాయకులు స్వచ్ఛభారత్ లో పాల్గొని మహాత్మా గాంధీ కి ఘనమైన నివాళులర్పించారు.

## మనికేశ్వర్ నగర్‌లో 155వ గాంధీ జయంతి వేడుకలు..



**తెలంగాణ వీణ/తార్నాక:** తార్నాక డివిజన్ మనికేశ్వర్ నగర్ లో 155వ గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు ఆహ్వానం మేరకు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ వేముల శ్రీనివాస్, నేతలతో కలిసి గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపించిన సత్యం, అహింసా మార్గాలను అనుసరించడం ఇప్పటికీ సమాజానికి ఎంతో అవసరమని, యువతరం గాంధీజీ సిద్ధాంతాలను పాటించడం వలన దేశం శాంతియుతంగా మరియు అభివృద్ధి దిశగా ప్రయాణిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ వేముల శ్రీనివాస్ , వి. లాజరస్,వరికుప్పల రవి, జి వెంకటేష్, కే నరసింహా,లింగయ్య,అశోక్ మరియు తదితరులు పాల్గొన్నారు.


## అహింసా అనే ఆయుధంతో తెల్లదొరలను దేశం నుంచి తరిమికొట్టిన యోధుడు.. మహాత్మా గాంధీ

**- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



**తెలంగాణ వీణ,మల్కాజిగిరి:** అహింస అనే ఆయుధంతో తెల్లదొరలను దేశం నుంచి తరిమికొట్టిన యోధుడు జాతిపిత మహాత్మా గాంధీ అని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం నేరేడ్ మెట్ డివిజన్ లోని పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న పార్కులోని గాంధీ విగ్రహానికి మల్కాజిగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ మహాత్మా గాంధీ మార్గాల్లో పయనిస్తూ, ఆయన ఆశయ సాధనకు మనందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు జి ఎన్ వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, ఎస్ ఆర్ ప్రసాద్, కె చెన్నారెడ్డి, ఇందిర చంద్రశేఖర్, యాది, రాజు, ఎన్ కృష్ణ, పిట్టల నాగరాజు, సిరిగిరి రాజు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళు లర్పించిన కార్పొరేటర్ బన్నాల





**తెలంగాణ వీణ, ఉప్పల్:** గాంధీ జయంతిని పురస్కరించుకుని చిల్కానగర్ డివిజన్ గణేష్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని గాంధీ విగ్రహానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో స్వచ్ఛ ధనం కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులతో శ్రమదానం చేశారు. అనంతరం కార్పొరేటర్ కార్యాలయ ప్రాంతంలో పారిశుద్ధ్య కార్మికులకు శాలువాతో సత్కరించి సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అనే సామాన్య వ్యక్తి మహాత్ముడిగా ఎదిగిన మహోన్నత వ్యక్తి అహింసా ఆయుధంతో బ్రిటీషర్లను దేశం నుంచి తరిమికొట్టిన యోధుడని దేశానికే కాకుండా యావత్ ప్రపంచానికి స్ఫూర్తిదాత అని జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పిస్తూ చిల్కానగర్ డివిజన్ పరిధిలోని ప్రజలందరికీ గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, స్వామి, కల్లూరి శ్యామ్, పారిశుధ్య కార్మికులు మరియు పలు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఓయూలో ఘనంగా మహనీయులు మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి గార్ల జయంతి వేడుకలు



**తెలంగాణ వీణ/ఓయూ:** ఓయూ రీసెర్చ్ స్కాలర్ విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు జయంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ మాట్లాడుతూ నత్యాగ్రహం ఆయుధంగా, శాంతియుత మార్గంలో, భారత స్వాతంత్ర పోరాటంలో దిక్సూచిగా నిలిచి, ప్రపంచానికి అహింసా మార్గాన్ని చూపించి, పరమత సహనాన్ని ప్రబోధించిన మహనీయులు మహాత్మా గాంధీ అని అన్నారు, అదేవిధంగా జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో భారతదేశ ఔనిత్యాన్ని చాటి చెప్పిన మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి గార్ల స్ఫూర్తితో, దేశంలో కులం, మతం, ప్రాంతం, భాషల పేరు మీద ప్రజల మధ్య విద్వేషా , వైశ్యామ్యాలు సృష్టిస్తు, రైతులపై నల్ల చట్టాలతో ధమనకాండ చేస్తున్న కేంద్ర ప్రభుత్వ బీజేపీ, ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ శక్తులను ఎదుర్కోనీ, భారత పార్లమెంటరీ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడు కోవడం కోసం విద్యార్థులందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. విద్యార్థి నాయకులు, లింగం యాదవ్, పేర్ల బాలు, విజయ్ నాయక్ ,బొడిగే శివశంకర్, మామిడాల రవికుమార్, సందీప్ గౌడ్, రవి, అభిలాష్, పృధ్వి, పవన్, శేఖర్ తదితర విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మశాలి మార్కండేయ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**తెలంగాణ వీణ/హైదారాబాద్:** సికింద్రాబాద్ పద్మశాలి మార్కండేయ ట్రస్ట్ ఆధ్వర్యంలో బౌద్ధ నగర్ డివిజన్ లోని వారసిగూడ పార్టీ కార్యాలయం లో జాతిపిత మహాత్మాగాంధీ , లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని చేనేత కొదమ సింహం నరసింహులు 98 వ జయంతి నీ బొమ్మ నరేందర్ పద్మశాలి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోహన్ దాస్ కరం చంద్ గాంధీ ఆంగ్లేయుల పాలన నుంచి భరత దేశ స్వాతంత్ర్యం లో సత్యం,అహింస సహాయ నిరాకరణ సత్యాగ్రహ మే వారి ఆయుధాలన్నారు. మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి భరత రత్న బిరుదాంకితు లు ,వారి ఆశయం పేదరిక నిర్మూలన నిరుద్యోగ, నిర్మూలనతో దేశానికి బలమని అన్నారు. చేనేత ఉక్కు బిడ్డ, తెలంగాణా రైతాంగ పోరాట విప్లవ సింహం చేనేత కార్మికుల ఐక్యతతో హక్కుల సాధన లో ధైర్యం నింపిన నల్ల నరసింహులు 98వ జయంతి నీ నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారనీ, మహా నాయకులకు నివాళులర్పించి వారి ఆశయాలను నేటి సామాజికంగా ముందుకు తీసుకెళ్తామన్నారు.కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి రాజు. వివిధ సంఘాల నాయకులు మంద వెంకట స్వామి. నల్ల మధు. రాజ మల్లు మంద మురళి కరుణాకర్.వనం చంద్ర మౌళి. పెండం జగదీశ్. చందు పట్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ పార్క్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు

**- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మల్కాజ్గిరి గాంధీ పార్కులో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్ ,రాందాస్ సంతోష్ ముదిరాజ్ ,జీడి సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్, వినోద్ యాదవ్ చెన్నారెడ్డి, ఎస్ ఆర్ ప్రసాద్, బాబు సత్యనారాయణ ఉమేష్ సింగ్ సురేష్ సింగ్, కన్నె మల్ల నాగరాజు ధర్మేష్ యాదవ్ ,,సందీప్ గౌడ్, రఘు యాదవ్, చంకు శ్రీనివాస్, వెంకటేశ్వరరావు ,పిట్టల నాగరాజు,సయ్యద్ మబ్బు,ఫరీద్, సనాది శంకర్,బ్రమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పండ్లను పంపిణీ చేసిన మిత్ర మండలి నేతలు...



**తెలంగాణ వీణ,మల్కాజ్గిరి:** భారత జాతిపిత మహాత్మా గాంధీ,155 వ జయంతిని పురస్కరించుకొని,బుధవారం మౌలాలి కొకకోలా కంపెనీ మెయిన్ రోడ్ దారిలో దాన ధర్మాలు, సహాయం కోసం ఎదురు చూసే అభాగ్యలు, సకలాంగ, వికలాంగ, కుష్టి వ్యాధి గ్రస్త సోదరి సోదరులకు, వయోవృద్ధులందరికి,అరటి పండ్లనుమౌలాలి డివిజన్,ఓల్డ్ సఫిల్ గూడ, మిత్రమండలి నాయకులు ఎమ్.బాల్ రెడ్డి, రొయ్యల కృష్ణమూర్తి, బొద్దుల దశరథ్ నేత, ఎస్.కె అజీజ్, జే.వెంకట రమణ, ఆంజినేయులు నేత, మిత్ర మండలి సభ్యులు అరటి పండ్లను పంపిణీ చేశారు.

## "గాంధీ విగ్రహానికి నివాళులు: కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్



**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** మహాత్మా గాంధీ జయంతి" సందర్భంగా బుధవారం మల్కాజిగిరి చౌరస్తా గాంధీ పార్క్ లో ఉన్న "గాంధీ విగ్రహానికి" గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ నిర్గుండా జగదీష్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బిఆర్ఎస్ నేతలు బద్దం పరుశురాం రెడ్డి, ఖలీల్, రాము నీలం సతీష్, ఉపేందర్, శ్రీకాంత్, సైదులు, బాలకృష్ణ, పిఎస్ శ్రీనివాస్, కుమార్, శ్రీధర్, బాబు నాయక్, నాగరాజు ,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నేత



**తెలంగాణ వీణ,మల్కాజిగిరి:** గౌతమ్ నగర్‌కి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాదు పరమేష్ బుధవారం మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అద్యక్షుడు వెంకటేష్ యాదవ్ ,బి కే శీను, ఫరీద్,వైనాళ ప్రవీణ్, కన్నె మల్ల నాగరాజు, వెంకటేశ్వరరావు ,వినోద్ యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు



యాదాద్రి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో భక్తులు హుండీలో వేసిన కానుకల,మొక్కులురూపంలో నచ్చిన ఆదాయం 10,78,464/- వచ్చిందని ఆలయ ఈఓ భాస్కరరావు తెలిపారు. - తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:

## సోషల్ వర్కర్ రషీద్‌ను పరామర్శించిన రిపోర్టర్ సదానంద చారి

**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** మైనంపల్లి వీర అభిమాని వినాయక నగర్ కు చెందిన సోషల్ వర్కర్ రషీద్ భాయ్ నాలుగు రోజుల క్రితం రోడ్డు దాటుతుండగా ప్రమాదం జరిగింది. కాలు గాయమైంది గాంధీ జయంతి సందర్భంగా బుధవారం అది తెలుసుకున్న మన తెలంగాణ రిపోర్టర్ సదానంద చారి రషీద్ ఇంటికి వెళ్లి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఇంటి యాజమాన్య తో మాట్లాడి ఒక నెల అద్దెలో సగ భాగం మాఫీ చేసినట్లు చారి తెలిపారు.



## హయగ్రీవ దేవాలయంలో వృక్షో రక్షతి రక్షితః కార్యక్రమంలో ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ లక్ష్మి హయగ్రీవ దేవాలయం ఆధ్వర్యంలో వృక్షో రక్షిత రక్షితః కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. హయగ్రీవ దేవాలయంలో 27 నక్షత్రాలకు సంబంధించిన 27వృక్షాలు నాటిన కార్యక్రమంలో బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల వంగపల్లి గ్రామంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ వారు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. పోలీస్ విభాగం,మీడియా విభాగం,ఆలయ అయ్యగార్ల విభాగం వారితో కలిసి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య క్రికెట్ ఆడారు.గెలుపొందిన జట్టులకు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీరామ్ నగర్ కొత్త గుండ్లపల్లి ముస్తాబైన దుర్గామాత..

### - విగ్రహ దాత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనిత దంపతులు..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పరిధి కొత్త గుండ్లపల్లిలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారు మండపాలను అందంగా ముస్తాబు చేశారు.అమ్మవారి విగ్రహ దాత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనిత దంపతులు. ప్రతీ ఏటా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు..మండపాల ముందు తొమ్మిది రోజులు గౌరమ్మను చేసి బతుకమ్మ సంబరాలు జరుపుకుంటారు. కాలనీ మహిళలు అందరు కలిసి ఒకే డ్రెస్ కోడ్ తో బతుకమ్మ పాటలుపాడుతూపండుగనువైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.




9 TV తెలుగు
తెలంగాణ వీణ
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

## ఇంటింటా ఇంకుడు గుంతల నిర్మాణం కార్యక్రమంలో పాల్గొన్న మందాడి శ్రీనివాసరావు



**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** కెపిహెచ్బి డివిజన్ 9వ ఫేస్ జలమండలి కార్యాలయం వారి ఆధ్వర్యంలో, సీవరేజ్ పైప్ లైన్ వ్యర్థాలు తొలగింపు మరియు ఇంటింటా ఇంకుడు గుంత నిర్మాణం కార్యక్రమంలో భాగంగా, దానికి సంబంధించిన వాహనాలను కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మరియు బాలాజీ నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష బాబురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 90 రోజులు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, ఈ కార్యక్రమం నడుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డి జి ఎం షంషీర్, వాటర్ వర్క్స్ మేనేజర్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, వెంకట్, బాలాజీ నగర్ డివిజన్ వాటర్ వర్క్స్ మేనేజర్ వైష్ణవి, మరియు జలమండలి సిబ్బంది పాల్గొన్నారు.

## అహింసా మార్గంలో వెళ్లిన మహాత్మా గాంధీ ప్రపంచానికి మార్గదర్శకం




**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకుని, కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మరియు బాలాజీ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బాబురావు , రోడ్ నెంబర్ వన్ లోని గాంధీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆశయ సాధనలో మనందరం ముందుకు వెళ్లి భవిష్యత్ తరాలకు, మహాత్మా గాంధీ గొప్పతనాన్ని తెలియజేసేలా ఉండాలని. అహింసే మార్గంగా ముందుకు వెళ్లిన మహాత్మా గాంధీ ఈ ప్రపంచానికి ఆదర్శప్రాయుడయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాతూరి గోపి, ప్రభాకర్ గౌడ్.. పవన్, వెంకటరెడ్డి, ప్రణీత్ రెడ్డి, మోసెస్,సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ హైస్కూల్లో బతుకమ్మ సంబురాలు....



**తెలంగాణవీణ, కాప్రా:** తెలంగాణలో ఆడపడుచులు అంగరంగ వైభవంగా జరుపుకునేదే బతుకమ్మ పండుగ సంబరాలనీ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్లి మాధవి పేర్కొన్నారు. బుధవారం విజయ హై స్కూల్ లో బతుకమ్మ సంబురాలు ఆటపాటలతో కోలాట చప్పుళ్ళతో చప్పట్లతో బతుకమ్మ పాటలు పాడుతూ ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ తెలంగాణలో మహిళలు జరుపుకునే పెద్ద పండుగ బతుకమ్మ పండుగనీ , బతుకమ్మను గునుగు, రుద్రాక్ష, మందార, పారిజాత, కమలం, తామర, గన్నేరు వంటి రకరకాల పువ్వులతో బతుకమ్మలను పేర్చి తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా జరుపుకోవడం ఆనవాయితీగా నిలుస్తోందన్నారు. ఈ పండుగ ప్రపంచంలోనే గొప్ప ప్రకృతిని ఆరాధించే పండుగన్నారు. కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ శ్రీ కొప్పునూరి బసప్ప , వ్యవస్థాపకురాలు కొప్పునూరి విజయలక్ష్మి , కరెస్పాండెంట్ కొప్పునూరి రాజేశ్వర్ , డైరెక్టర్ శ్రీమతి కొప్పునూరి వీణ , మాజీ ఎమ్మెల్సీ కాటపల్లి జనార్ధన్ రెడ్డి సతీమణి కాటపల్లి శోభ , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




## సబ్ జూనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్షిప్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన మల్లాపూర్ శ్రీ సాయి మోడల్ హై స్కూల్ విద్యార్థి జనిత్




**తెలంగాణ వీణ, హైదరాబాద్:** జార?ండ్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన 34వ సబ్ జూనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్షిప్ పోటీల్లో మల్లాపూర్‌లోని శ్రీ సాయి మోడల్ హై స్కూల్ ఉద్యార్థి తెలంగాణ రాష్ట్రానికి రజిత పథకాన్ని సాధించాడు.జార?ండ్‌లో జరిగిన 34వ సబ్ జూనియర్ జాతీయ ఖో ఖో ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ తరపున ఆడి రాష్ట్రానికి రజత పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా క్రీడాకారుడు జనిత్ను పలువురు అభినందించి ప్రశంసించారు.

## గుర్తు తెలియని యువతి మృతదేహం లభ్యం



**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** సుమారు 30 ఏళ్ళ వయసు గల గుర్తు తెలియని యువతి మృతదేహం లభించిన ఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది,ఈ ఘటన పై కూకట్ పల్లి ఇన్స్పెక్టర్ ముత్తు తెలిపిన వివరాలిలా ఉన్నాయి, 100 డయల్ కాల్ ద్వారా అందిన సమాచారం మేరకు, కూకట్‌పల్లి లోధా అపార్ట్‌మెంట్స్ సమీపంలోని కే పి హెచ్ బీ 5వ ఫేజ్, తెలంగాణ దశాబ్ది పార్కు ముందు పొదల్లో, ఒక మృతదేహం పడి ఉందనే సమాచారంతో, వెంటనే కూకట్ పల్లి ఏ సి పి శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ ముత్తు లు మృతదేహం ఉన్న చోటుకు వెళ్లి పరిశీలించడంజరిగింది, సుమారు 25 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువతి,బ్లాక్ కలర్ ప్యాంట్, బ్రౌన్ కలర్ లోదుస్తులు, క్రీమ్ మరియు బ్లాక్ కలర్ డ్రెస్ బ్రా ధరించి ఉండటంతో పాటు, ఆమె ఛాతీకి ఎడమ వైపు లక్కీఅనే పేరుతో టాటూ,ఎడమ చేతిలో ఒక టాటూ ఉన్నాయని, ఆమె మెడపై గొంతు పిసికిన గుర్తు లతో, థ్రెడ్ లేక వైర్ ల గుర్తులు,మృతదేహం నుండి ఛాతీ వరకు అలాగే ప్రైవేట్ పార్ట్స్ వద్ద గాయాలతో, ఆమె ప్యాంట్ మరియు లోదుస్తులు చిరిగిపోయి ఉండటంతో, వెంటనే డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం కు సమాచారం అందించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపిన సిఐ ముత్తు.

## శ్రీరామ్ నగర్‌లో ఘనంగా ఎంగిలి పువ్వు బతుకమ్మ సంబరాలు





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట శ్రీరామ్ నగర్ లో ఎంగిలి పువ్వుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.సాంప్రదాయ వస్త్రాలతో మహిళా మణులు అందంగా తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి అందరులు కలిసి శ్రీరామ్ నగర్ చౌరస్తాలో బతుకమ్మను పెట్టి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీ సమేతంగా హాజరైయారు..పట్టణ కాంగ్రెస్ నేతలు పేలిమెల్లి శ్రీధర్,భారత్,కాంగ్రెస్ నాయకులు.కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి కాలనిలో ఘనంగా ఎంగిలి పువ్వు బతుకమ్మ సంబరాలు



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట బీసీ కాలనిలో లో ఎంగిలి పువ్వుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.సాంప్రదాయ వస్త్రాలతో మహిళా మణులు అందంగా తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి అందరులు కలిసి బీసీ కాలని లో బతుకమ్మను పెట్టి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి మహిళలు ఈ తొమ్మిది రోజులు ఎంతో సంతోషంగా ఉంటామని చెప్పారు.



## పాకిస్థాన్‌పై గెలిచినంత ఈజీ కాదు

# భారత్‌తో సిరీస్ అంటే!



**- బంగ్లాదేశ్ కోచ్ చండికా హతురసింఘ**

బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను భారత్ 2-0తో కైవసం చేసుకుంది. కాన్పూర్ వేదికగా జరిగిన ఆఖరి టెస్టులో వర్షం కారణంగా రెండున్నర రోజుల ఆట కోల్పోయినప్పటికీ టీమిండియా గొప్పగా పోరాడి మ్యాచ్‌ను గెలుచుకుంది. 173.2 ఓవర్లలో ముగిసిన రెండో టెస్టులో ఏడు వికెట్ల తేడాతో బంగ్లాను చిత్తుగా ఓడించింది. టెస్టు క్రికెట్ చరిత్రలో ఇది నాలుగో చిన్న మ్యాచ్. అయితే తమ జట్టు ఓటమిపై బంగ్లాదేశ్ కోచ్ చండికా హతురసింఘ స్పందించాడు. ఓటమి గల కారణాలు వివరిస్తూ టీమిండియాపై ప్రశంసల జల్లు కురిపించాడు. ఇటీవల తమ జట్టు చాలా మెరుగుపడిందని, ఇతర జట్లతో గొప్పగా పోరాడుతున్నామని, కానీ భారత్ వేరే లెవల్‌లో ఉందని హతురసింఘ అన్నాడు. టీమిండియా పూర్తిగా మరో స్థానంలోకి వెళ్లిపోయిందని తెలిపాడు. భారత తుది జట్టు స్థానంలో తీవ్ర పోటీ ఉంటుందని, భారత్ వ్యవస్థ, సౌకర్యాలు కనిపించకుండానే మెరుగయ్యాని హతురసింఘ అన్నాడు. దీన్ని చూసి తామెంతో నేర్చుకోవాల్సి ఉందని తెలిపాడు. జట్టుగా అభివృద్ధి చెందడమే కాకుండా, కింద ఉన్నవాటిని మెరుగుపర్చుకుంటూ బలమైన పునాది వ్యవస్థను ఏర్పాటు చేయాలని పేర్కొన్నాడు. ఇక పాకిస్థాన్‌ను ఓడించి తాము గాల్లోకి ఏం తేలిపోలేదని, పాక్-భారత్ ఒక్కటి కాదని తమకు తెలుసని అన్నాడు. భారత్‌లో కఠినమైన సవాళ్లు ఎదురవుతాయని ముందే తెలుసని పేర్కొన్నాడు. పాకిస్థాన్‌ను వాళ్ల సొంతగడ్డపై బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఆత్మవిశ్వాసంతో భారత్ పర్యటనకు బంగ్లాదేశ్ వచ్చింది. బంగ్లా కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటో భారత్‌పై టెస్టు సిరీస్ గెలుస్తామని ధీమా కూడా వ్యక్తం చేశాడు. కానీ చిత్తుగా ఓటమిపాలయ్యారు. "మా ప్రదర్శన పరంగా ఓటమి మమ్మల్ని ఎంతో బాధిస్తుంది. భారత్ ఆడిన విధానాన్ని గతంలో ఎన్నడూ చూడలేదు. క్రెడిట్ మొత్తం రోహిత్‌కు, టీమిండియా అప్రోచ్‌కు ఇవ్వాలి" "భారత్ దూకుడుకు మేం సరిగ్గా స్పందించలేదు. ఈ సిరీస్‌లో మా బ్యాటింగ్ ఎంతో నిరాశపర్చింది. ఇక మేం పాకిస్థాన్‌ను ఓడించి ఇక్కడకు వచ్చాం. అయితే భారత్‌లో ఉండే సవాళ్లు మాకు తెలుసు. పాక్‌పై గెలిచిన తర్వాత మేం గాల్లో ఏం తేలలేదు. అలాగే ఈ ఫలితం తర్వాత మరింత దిగజారిపోయినట్లు భావించట్లేదు. పాకిస్థాన్‌లో విజయం కోసం ఏం చేశామో మాకు తెలుసు. అలాగే భారత్‌తో ఇక్కడ మేం పోటీపడలేమని మాకు తెలుసు" అని హతురసింఘ పేర్కొన్నాడు.

## దుమ్మురేపిన కోహ్లి-జైస్వాల్



ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు దుమ్మురేపారు. స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి అగ్రస్థానాన్ని సాధించాడు. దాంతో స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఓ స్థానాన్ని కోల్పోయి రెండో ర్యాంక్‌లో నిలిచాడు. టెస్టుల్లో బుమ్రా మొదటి ర్యాంక్‌ను సాధించడం ఇది రెండోసారి. బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో టెస్టులో బుమ్రా ఆరు వికెట్లు పడగొట్టి టీమిండియా విజయంలో కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రవిచంద్రన్ అశ్విన్ కంటే (869 పాయింట్లు) ఒక్క రేటింగ్ పాయింట్ అధికంగా సాధించి తొలిస్థానానికి చేరాడు. ఇక ఈ సిరీస్‌లో లీడింగ్ రన్ స్కోరర్‌గా నిలిచిన యశస్వీ జైస్వాల్ రెండు స్థానాలు ఎగబాకి బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మూడో స్థానానికి చేరాడు. మరోవైపు విరాట్ కోహ్లి ఏకంగా ఆరు స్థానాలు ఎగబాకి ఆరో ర్యాంక్‌కు చేరుకున్నాడు. రిషభ్ పంత్ మూడు స్థానాలు కోల్పోయి తొమ్మిదో ర్యాంక్‌లో, రోహిత్ శర్మ అయిదు స్థానాలు కోల్పోయి 15వ ర్యాంక్‌లో, శుభ్‌మన్ గిల్ రెండు స్థానాలు కోల్పోయి 16వ ర్యాంక్‌లో నిలిచాడు. బ్యాటింగ్‌లో జో రూట్, కేన్ విలియమ్సన్ తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. ఇక బౌలింగ్‌లో బుమ్రా, అశ్విన్‌తో పాటు రవీంద్ర జడేజా (6వ ర్యాంక్) టాప్-10లో ఉన్నాడు. బంగ్లాదేశ్ సిరీస్‌లో తుదిజట్టులో చోటు దక్కని కుల్‌దీప్ యాదవ్ 16వ స్థానంలో నిలిచాడు. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నారు. తుదిజట్టులో చోటు దక్కించుకోలేకపోయిన అక్షర్ పటేల్ ఓ స్థానాన్ని కోల్పోయి ఏడో స్థానంలో నిలిచాడు. ఇక టీమ్ ర్యాంకింగ్స్‌లో టీ20, వన్డేల్లో టీమిండియా అగ్రస్థానంలో ఉంది.టెస్టుల్లో రెండో స్థానంలో నిలిచింది. తొలి స్థానంలో ఆస్ట్రేలియా ఉంది.

## సారథ్య బాధ్యతల నుంచి వైదొలిగిన బాబర్



క్రికెటర్ బాబర్ అజామ్ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. పరిమిత ఓవర్ల కెప్టెన్సీకి తాను రాజీనామా చేసినట్లు ఎక్స్‌లో మంగళవారం పోస్టు పెట్టాడు. వ్యక్తిగత ప్రదర్శనపై మరింత దృష్టి సారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించాడు. సారథ్య బాధ్యతల నుంచి బాబర్ తప్పుకోవడంతో.. తదుపరి కెప్టెన్‌గా ఎవరు ఉంటారనేది ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో ఆసక్తిగా మారింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఈసారి కొత్త క్రికెటర్‌కు కెప్టెన్సీ పదవిని ఇస్తుందని తెలుస్తోంది. పాక్ మీడియా ప్రకారంసీనియర్ బ్యాటర్, వికెట్ కీపర్ మహమ్మద్ రిజ్వాన్‌ను కెప్టెన్‌గా పీసీబీ ఎంపిక చేస్తుందనే వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై అధికారికంగా పీసీబీ ఎలాంటి ప్రకటన చేయలేదు. రిజ్వాన్‌ను సారథ్య బాధ్యతలు తీసుకోవాలని కోచ్ గ్యారీ కిరిస్టెన్, పీసీబీ సభ్యులు కోరినట్లు తెగలుస్తోంది. ఇటీవలి వైఫల్యాల కారణంగా బాబర్ అజామ్‌పై విమర్శలు వచ్చినా.. రాజీనామా చేయమని ఎవరూ ఒత్తిడి చేయలేదట. స్వతహాగా అతడు ఈ నిర్ణయం తీసుకున్నాడట. టెస్టుల్లో షాన్ మసూద్ సారథిగా ఉన్నాడు. వన్డే, టీ20లకు పీసీబీ ఎవరిని కెప్టెన్ చేస్తుందో చూడాలి. పాక్ జట్టును నడిపించేందుకు ఎవరు వచ్చినా.. సవాళ్లు మాత్రం తప్పవని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు.

## ప్రపంచ నెంబర్ వన్ టెస్ట్ బౌలర్‌గా

# జస్ప్రీత్ బుమ్రా..

ప్రపంచ నెంబర్ వన్ టెస్ట్ బౌలర్‌గా భారత ఆటగాడు జస్ప్రీత్ బుమ్రా నిలిచాడు. ఇప్పటి వరకు నెంబర్ వన్ స్థానంలో కొనసాగిన టీమిండియా స్పిన్నర్‌ను వెనక్కి నెట్టారు. ఇటీవల బంగ్లాదేశ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసిన మిస్టరీ బౌలర్ బుమ్రా నెంబర్ స్థానానికి చేరుకున్నాడు. ఐసీసీ బుధవారం టెస్ట్ ర్యాకింగ్స్‌ను ప్రకటించింది. ర్యాకింగ్స్‌లో యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్, సీనియర్ బాటర్ విరాట్ కోహ్లీ సైతం ర్యాంకులను మరింత మెరుగుపరుచుకున్నారు.**రెండోసారి నెంబర్ వన్..** భారత్ - బంగ్లాదేశ్ మధ్య జరిగిన రెండు మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో ఫాస్ట్ బౌలర్ బుమ్రా అద్భుత ప్రదర్శనతో 11 కూల్చాడు. రెండోస్థానంలో ఉన్న బుమ్రా 870 పాయింట్లతో నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచాడు. అశ్విన్ 869 పాయింట్లతో రెండోస్థానానికి పడిపోయాడు. బుమ్రా టెస్ట్ నెంబర్ వన్ బౌలర్‌గా నిలువడం ఇది రెండోసారి. ఇంతకు ముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్ అనంతరం నెంబర్ అగ్రస్థానానికి చేరాడు. ఆ తర్వాత ర్యాంకు పడిపోయింది. ఇంతకు ముందు ఫాస్ట్ బౌలర్లలో టీమిండియా నుంచి కపిల్‌దేవ్ ఈ ఘనత సాధించాడు. కాన్పూర్ టెస్టులో బుమ్రా మొత్తం ఏడు వికెట్లు తీయగా, అశ్విన్ ఐదు వికెట్లు తీశాడు. బంగ్లాదేశ్‌కు చెందిన మెహదీ హసన్ మిరాజ్ నాలుగు స్థానాలు ఎగబాకి 18వ స్థానానికి చేరుకున్నాడు. సీనియర్ స్పిన్నర్ షకీబ్ అల్ హసన్ 28వ స్థానానికి చేరుకున్నాడు.**మూడోస్థానానికి జైస్వాల్..** బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన యువ బ్యాట్స్‌మెన్ యశస్వి జైస్వాల్ రెండు స్థానాలు ఎగబాకి మూడో స్థానానికి చేరుకున్నాడు. ఇప్పుడు 792 పాయింట్లు అతని ఖాతాలో ఉన్నాయి. నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 47.25 సగటుతో 189 పరుగులు చేశాడు. 22 ఏళ్ల యువ బ్యాట్స్‌మెన్ మూడు అర్ధ సెంచరీలను సాధించాడు. బ్యాట్స్‌మెన్ టెస్టు ర్యాంకింగ్స్‌లో జో రూట్ అగ్రస్థానంలో ఉన్నాడు. కేన్ విలియమ్సన్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.**6వ ప్లేస్‌లో విరాట్ ...** ఇక టీమిండియా సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లీ 6వ స్థానానికి చేరుకున్నాడు. చెన్నై టెస్టులో 6, 17 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరిన కోహ్లీ.. ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ టాప్-10లో చోటు దక్కలేదు. కాన్పూర్ టెస్టులో పునరాగమనం చేసిన విరాట్ 47, 29 (నాటౌట్) పరుగులు చేసి విజయంలో కీలక పోషించాడు. దాంతో ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆరు స్థానాలు ఎగబాకి 6వ ప్లేస్‌కి చేరాడు. ఇక రిషబ్ పంత్ 9వ స్థానంలో ఉన్నాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ టాప్-10లో చోటు కోల్పోయాడు. ప్రస్తుతం 15వ ప్లేస్‌కి చేరాడు.



## సెంచరీతో చెలరేగిన సర్ఫరాజ్ ఖాన్


ముంబై 'రన్ మెషిన్'గా పేరొందిన సర్ఫరాజ్ ఖాన్ లక్నోలోని ఎకానా స్టేడియంలో రెస్ట్ ఆఫ్ ఇండియాపై అద్భుతమైన సెంచరీ చేశాడు. ఆరో స్థానంలో వచ్చిన సర్ఫరాజ్ 149 బంతుల్లో 100 పరుగులు పూర్తి చేశాడు. ఈ సెంచరిలో 14 ఫోర్లు కొట్టి అజేయంగా నిలిచాడు. ఇది అతనికి 15వ ఫస్ట్ క్లాస్ సెంచరీ. ఫస్ట్‌క్లాస్‌లో ఇప్పటివరకు 14 హాఫ్ సెంచరీలు సాధించాడు. 26 ఏళ్ల సర్ఫరాజ్ బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో భారత జట్టులో భాగమైనప్పటికీ ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. ఇరానీ కప్ మ్యాచ్‌లో రెస్ట్ ఆఫ్ ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో సర్ఫరాజ్ ఖాన్ కేవలం 149 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఈ సమయంలో తన జట్టును కష్టాల నుండి గట్టెక్కించి బలమైన స్థితిలోకి తీసుకువచ్చాడు. ముంబై కెప్టెన్ అజింక్య రహానే సెంచరీ పూర్తి చేయడంలో విఫలమై 97 పరుగుల వద్ద పెవిలియన్‌కు చేరుకున్నాడు. ఇకపోతే అక్టోబర్ లోనే భారత్ -న్యూజిలాండ్ మధ్య జరగనున్న మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో సర్ఫరాజ్ ఎంపిక దాదాపు ఖరారైంది. అయితే అక్కడ కూడా అతనికి ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కకపోవచ్చు. నిజానికి కేఎల్ రాహుల్‌పై కెప్టెన్ రోహిత్ శర్మకు ఎక్కువ నమ్మకం ఉంది. రాహుల్ తన బ్యాట్‌తో అద్భుతంగా ఏమీ చేయలేకపోతున్నాడన్నది వేరే విషయం. అయితే ఇదిలావుండగా, కెఎల్ రాహుల్ నిరంతరం ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆడుతు న్నాడు. మరి టీమిండియాను ఎంపిక చేసే విషయంలో సెలక్టర్లు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.




GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024



# అనుష్క పెళ్లి పీటలు ఎక్కనుందా?



స్టార్ నటి అనుష్క పెళ్లి కుదిరిందా..త్వరలోనే శుభవార్త వెలువడుతుందా.. ఇప్పుడు ఇదే వార్త హాట్ టాపిక్‌గా మారింది. అక్కినేని నాగార్జున నటించిన సూపర్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది మంగళూరు భామ అనుష్కా శెట్టి (. ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో కలిసి నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఓ వైపు గ్లామరస్ పాత్రలు చేస్తూనే మరోవైపు నటనకు ప్రాధాన్యమున్న రోల్స్ చేస్తూ మంచి పేరు సంపాదించింది. అరుంధతి సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ భామ బాహుబలి ఫ్రాంఛైజీతో గ్లోబల్ స్టార్ డమ్ సంపాదించుకుంది.బాహుబలి తర్వాత సినిమాలు తగ్గించిన స్వీటీ మరి పెండ్లి పీటలెక్కేదెప్పుడంటూ సోషల్ మీడియాలో చాలాకాలంగా చర్చ నడుస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా దీనికి సంబంధించిన వార్తే నెట్టింట రౌండప్ చేస్తోంది. ఈ భామ త్వరలోనే ఇక ప్రొఫెషనల్ లైఫ్‌కు బ్రేక్ ఇచ్చి వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టేందుకు రెడీ అవుతుందట. తాజా టాక్ ప్రకారం అనుష్క దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్తతో ఏడడుగులు వేయనుందట. అనుష్క కుటుంబసభ్యులు ఈ సంబంధాన్ని కుదిర్చారని, తల్లిదండ్రుల పెండ్లి ప్రతిపాదనకు అనుష్క గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని వార్తలు వస్తున్నాయి. గతేడాది మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందు కొచ్చింది అనుష్క. నవీన్ పొలిశెట్టి హీరోగా నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది.

# దసరాకు గేమ్ ఛేంజర్ టీజర్


## - సంగీత దర్శకుడు థమన్ వెల్లడి

మెగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. 'గేమ్ ఛేంజర్ టీజర్ ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు సాలిడ్ అప్‌డేట్ ఇచ్చాడు థమన్. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. అయితే ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్న విషయం తెలిసిందే.ఇప్పటినుంచే ప్రమోషన్స్ మొదలుపెట్టారు మేకర్స్. ఇందులో భాగంగానే ఇప్పటికే విడుదల చేసిన.. జరగండి జరగండి, రా మచ్చా, మచ్చా సాంగ్‌లు ఆన్‌లైన్‌లో దూసుకుపోతున్నాయి. అయితే ఈ సినిమా నుంచి టీజర్ ఎప్పుడు వస్తుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇదే విషయాన్ని అభిమానులు థమన్‌ను అడిగారు. దీనికి సమాధానంగా దసరా కానుకగా రాబోతుందంటూ ప్రకటించాడు. దీంతో అక్టోబర్ 12న ఈ సినిమా టీజర్ రాబోతున్నట్లు తెలుస్తుంది. భారీ బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియార అద్వానీ కథానాయికగా నటిస్తుండగా.. సునీల్, ఎస్ జే సూర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు.






# హాలీవుడ్ నటుడు జాన్ అమోస్ కన్నుమూత



హాలీవుడ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు జాన్ అమోస్ (84) కన్నుమూశారు. ఈ విషయం చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వృద్ధాప్య సమస్యలతో అగష్టు 21న చనిపోగా సుమారు 50 రోజుల తర్వాత అక్టోబర్ 1న బయటి ప్రపంచానికి తెలియడం అశ్చర్యానికి గురి చేస్తోంది. ఆయనకు రెండుసార్లు వివాహం చేసుకోగా ఇద్దరితోనూ డైవర్స్ అయ్యాయి. మొదటి భార్యతో ఇద్దరు సంతానం ఉన్నారు. 1939 డిసెంబర్27న జన్మించిన అమోస్ 1971లో సినిమా కెరీర్ ప్రారంభించి 2023వరకు వివిధ సినిమాలు, టీవీ సిరీస్‌లలో క్యాకరెక్ట్ పాత్రలలో నటిస్తూ ఉన్నారు. ముఖ్యంగా 1977లో వచ్చిన రూట్స్, గుడ టైమ్స్ అనే సిరీస్‌లతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయాడు. ఇప్పటివరకు సుమారు 50కి పైగా సినిమాల్లో నటించిన అమోస్ 100కు పైగా సీరియల్స్, సిరీస్‌లలో నటించాడు. చివరగా 2023లో వచ్చిన హాలీవుడ్ సినిమా ది లాస్ట్ ఫైఫిల్ మ్యాన్ సినిమాలో నటించిన అమోస్ 2022లో ది రైటోస్ జెమ్ స్టోన్స్ అనే సిరీస్‌లో నటించాడు. ఆయన అనేక సిరీస్‌లలో తండ్రి పాత్రలలో నటించడంతో అయనకు అమెరికా వ్యాప్తంగా టీవీ డాడ్ అనే ప్రత్యేక గుర్తింపు కూడా ఉంది. ప్రస్తుతం అమోస్ మరణ వార్త విన్న హాలీవుడ్ ప్రముఖులు ఆయన మృతికి సంతాపం తెలుపుతూ ఆయనతో వారికున్న అనుభవాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు.

# మీ రాజకీయాల్లోకి నన్ను లాగొద్దు : కొండా సురేఖ కామెంట్స్ పై సమంత

టాలీవుడ్ యాక్టర్లు నాగచైతన్య-సమంత నాగచైతన్య-సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే నాగార్జున కూడా స్పందిస్తూ.. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలని, మీ ప్రత్యర్థులని విమర్శించేందుకు వాడుకోకండి అని కోరాడు. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలని గౌరవించండని సూచించాడు.తాజాగా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా తన ఆవేదనను అందరితో షేర్ చేసుకుంది సామ్. నేను సినీ ఇండస్ట్రీలో ఉన్నందుకు గర్వపడుతున్నా. ఇండస్ట్రీ మహిళలను చిన్నచూపు చూడటం మానేయండి. ఇలాంటి గ్లామర్ ప్రపంచంలో రాణించాలంటే చాలా శక్తి కావాలి. విడాకులు నా వ్యక్తి గత విషయం. ఇద్దరు పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నాం. నేనెప్పుడూ రాజకీయాలకు దూరంగా ఉంటా. మీరు గౌరవప్రదమైన మంత్రి పదవిలో ఉన్నారు. మీ రాజకీయాల్లోకి నన్ను లాగొద్దు. మా విడాకుల విషయంలో రాజకీయ నాయకుల ప్రమేయం లేదు. ఇతర వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవద్దని హెచ్చరించింది.












Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written